

శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్        ఎడిటర్ : గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 06

సంచిక : 07

పౌష్య పౌర్ణమి

January 6, 2023

## నేపథ్యం:

**జీవితానుభవములు అన్నీ మీ ప్రసాదములు**


| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ సార్ ఈ స్పీచ్ లో భగవత్ కృప కలిగేతే కోరికలు అన్ని సిద్దిస్తాయి, ప్రసాదించ బడతాయి అని చెబుతూ భగవత్ కృప కలగటానికి విశేష శ్రద్ధ, పట్టుదల అవసరము అని చెబుతారు. శ్రీ సార్ మాష్టారి ఆదేశంతో 3 సం\|\| లు వదలక (నిర్ణిత కాలంలో) ధ్యానం అభ్యసించటం గురుకృప వల్ల కాలగతి తెలియని ధ్యాన స్థితి కొద్ది నెలల పాటు ప్రసాదింపబటటం వివరించారు. |


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అడవిపక్షుల కెవ్వ – డాహార మిచ్చెను
మృగజాతి కెవ్వడు – మేతబెట్టె
వనచరాదులకు భో – జన మెవ్వ డిప్పించె
చెట్ల కెవ్వడు నీళ్ళు – చేదిపోసె
స్త్రీలగర్భంబున – శిశువు నెవ్వడు పెంచె
ఫణుల కెవ్వడు పోసె – బరగ బాలు
మధుపాళి కెవ్వడు – మకరంద మొనరించె
బసుల మెవ్వ డొసంగె – బచ్చిపూరి

జీవకోట్లను బోషింప – నీవెకాని

వేఱె యొక దాత లేడయ్య – వెదకిచూడ.

భూషణవికాస | శ్రీధర్మ – పురనివాస |

దుష్టసంహార | నరసింహ – దురితదూర |

రాగద్వేషవియుక్తైస్తు విషయానింద్రియైశ్చరన్|

ఆత్మవశ్యైర్విధేయాత్మా ప్రసాద మధిగచ్ఛతి. ||2-62శ్లో ||

రాగము, ద్వేషము, అసూయ, మదమాత్సర్యంబులు ఆదిగా గల సర్వ అంతః శత్రువులు వదిలి, ఇంద్రియములు విషయముల వెంట పరుగిడకుండా ఉన్నప్పుడు ఆత్మజ్ఞానము కలిగి ప్రసాదము లభించును.

గనుక మనం ధ్యానం చేయడం ముఖ్యముకాదు. రాగ ద్వేషములు (లేకుండుటం), ఇంద్రియ నిగ్రహమే మన ధ్యేయము కావాలి. రాగద్వేషములు లేక ఇంద్రియ నిగ్రహము గల్గినపుడు స్వతస్సిద్ధము గానే మనస్సు ధ్యానస్థమగును. మన ప్రయత్నమే ఉండదు. జరిగే నాటకాన్ని మనం సాక్షిగా చూస్తుండటమే. నాటకంతో తాదాత్మ్యం చెంది రాగాద్వేషాల వలయంలో చిక్కరాదు. -శ్రీ సుబ్బరామయ్య సార్



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి



సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్

# విషయ సూచిక


| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 4 |
| 2 | భక్తుల అనుభవాలు | 13 |
| 3 | సార్ సత్సంగం ( డైరి విషయాలు) | 17 |
| 4 | సార్ లెటర్లు | 20 |
| 5 | సార్ సత్సంగం | 23 |



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

[redacted]


| | | |
|---|---|---|
| 6 | **మహాత్ముల వాక్యాలు** | **34** |


# సంపాదకీయం

## నా జీవితానుభవములన్నీ మీ ప్రసాదములుగా గుర్తింతును గాక!

ఓం శ్రీ సాయిరాం

నా జీవితానుభవములు అన్నింటినీ మీ ప్రసాదముగా గుర్తింపును గాక! అనే వాక్యము శ్రీ భరద్వాజ మాస్టర్ గారు ఉదయప్రార్థన లో సద్గురు స్మరణతో మేలుకొమ్మని మనకందించారు. మనకు నిత్యజీవితంలో రోజూ ఎన్ని మార్లు, ఎన్ని సంఘటనలలో ఈ విధంగా ఎరుక కలుగుతోంది? ఏ ఏ జీవితానుభవాలను శ్రీ భరద్వాజ మాస్టారు మనకు ఇచ్చుట సద్గురు ప్రసాదాలుగా గుర్తించమంటున్నారు? "జీవిత అనుభవాలు అన్నింటినీ" అంటే ఏమిటి ఆ జీవితానుభవములు ఆయన ప్రసాదములుగా గుర్తించటం ఎందుకు? సద్గురు ప్రసాదంగా జీవిత అనుభవాలను గుర్తించడం అంటే ఏమిటి? **ఎలా జీవిత అనుభవములన్నింటినీ సద్గురు ప్రసాదాలుగా గుర్తించగలుగుతాము ?** మనము గుర్తిస్తున్నాము అనుకుంటే మనకు తరచూ కలిగే బాధ, దుఃఖం-భయము, ఆందోళన లేదా రాగద్వేషాలు

[redacted]

మనము (నేను-నాది/నాకు) కదా మనకు గుర్తింపు కలుగుతుండేది !

**గుర్తించిన వారి జీవనము భాహ్యాంతరములలో ఎలా ఉంటుంది?**

ఈ విషయాలు శ్రీ మాష్టారు శ్రీ సుబ్బరామయ్య సార్ల రచనలు బోధన నుండి స్మరించుకుందాం.


శరీరమే మనము అనే పూర్తి స్పృహలో (దేహ ధ్యాస లో) ఉండే మనకు మొట్టమొదటి జీవితా అనుభవము జననము! శ్రీ మాస్టారు రచనల్లో, శాస్త్ర వాక్యాలలో గర్భాశయం నుండే ఎన్నో బాధలు అనుభవిస్తూ కొత్త భౌతిక ప్రపంచంలోకి రాగానే భయం వల్ల ఏడుపుతో మన జీవనం మొదలవుతుంది అని చెబుతారు. “తెలియని తనమే భయముగా పుట్టుక (చావు)లలో జీవుడు అనుభవించేది” అదే అని మాస్టారు ప్రవచనాల్లో చెబుతారు. ఈ పుట్టుక మనం నిర్ణయించుకునేది కాదని (దేహ పరిమితులమైన) మనందరి అనుభవము. మన జీవన సన్నివేశాలతో వచ్చే (చిన్న చిన్న) మార్పులతో పోలిస్తే, మనము ఈ భూమిపై జన్మనొందటమే అతిపెద్ద భగవత్ ప్రసాదము అనేది మనము గుర్తించవలసినదే! ఎందుకు అంటే - మనను పూర్ణ శారీరక స్వస్థతతో జన్మ ప్రసాదించడం, మన


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

సావకాశం-అనుకూలత గల కుటుంబాలలో లేదా పరిస్థితులలో పుట్టించటమే విశ్వవిభుని విశేష ప్రసాదము! వీనిలో ఏమి లేకున్నా మరెన్ని ఉన్నా జీవనము దుర్భరమే అన్నది తేట తెల్లము! అందుకే శ్రీ మాష్టారు మనము అడుగకనే అన్నీ ప్రసాదించిన సద్గురునికి/దైవానికి (మనము కోరినవి, మన శ్రేయస్సుకై, తాత్కాలికంగా ప్రసాదించకున్నా) కృతజ్ఞులమై జీవించాలని చెబుతారు. మన శాస్త్రాలు పితృ ఋణం, ఋషి ఋణం, దైవ ఋణం, గురు ఋణం తప్పక చెల్లించాలని చెబుతారు. మనము అడుగకనే / మనకు తెలియకనే దైవము ప్రసాదించిన వాని పట్ల గుర్తింపు కలిగించమని సద్గురువు ను ప్రార్థిద్దాం.

ఇక బాల్యంలో చిన్నపిల్లలుగా మనం ఏమి త్రాగాలి ? ఏమి తినాలి? ఏమి ధరించాలి? ఎలా ఉండాలి? ఇలా ఏవీ కూడా మన ప్రమేయమే లేకుండా (భగవంతుడు ప్రసాదించిన తల్లిదండ్రుల ద్వారా) ఇవ్వబడటం ప్రసాదం కాదా ! "మాస్టారి ప్రబోధామృతం" లో బాల్యం నుండి వచ్చే అభ్యాసాలు ఎంత ప్రబలము అయినవో తెలపడంలో, మన

[redacted]

శక్తి-సామర్థ్యాలు, తెలివితేటలు, జీవనమునకు పునాది బాల్యంలోనే ఏర్పడుతుంది అని తెలుస్తుంది. మన ప్రమేయం లేకనే శారీరక-మానసిక, సామాజిక సహకారం బాల్యంలో దైవము తల్లిదండ్రుల-మరిన్ని రూపాలలో ప్రసాదించుకుంటే తిండి-నివాసము గూర్చి ఆలోచించ అవసరమే లేని జీవనము, సద్గురు పరిచయం - స్మరణకూ సావకాసము సాధ్యమయ్యేదా ? ఇవి మరచి మన కోరికలు తీర్చలేదని దైవం/సద్గురుని పై అలగటం “ఇచ్చిన Blank cheque ను వదలుకొని చిల్లర పైసలకోసం అడుక్కోవటంలా ఉంటుంది” అని మాష్టారు చెబుతారు.

“శరీరము-ప్రకృతి ఎంతవరకు వీలైతే అంత సామర్థ్యం మానవునకు ప్రసాదించి వదిలింది (ప్రకృతి కి ఆధారమైన దైవాన్ని తెలుసుకోవడానికి)” శ్రీ మాస్టారు చెబుతారు. శ్రీ సార్ లెటర్లలో తరచూ మన శరీరంలో రక్త ప్రసరణ, జీర్ణక్రియ, గుండె కొట్టుకోవడం మొదలైనవి ఎన్నో ఎంత చిత్రమో గమనించ మంటారు. ఈ రూపాలలో భగవంతుడు ఎలా సేవచేస్తునాడో అని తరచి-తరచి చూస్తూ, మాకు తెలుపు బాబా అని తరచూ వేధించ మంటారు. **భగవంతుడు సృష్టిలో మనకు ప్రసాదింపబడిన గొప్ప ప్రసాదం ఈ శరీరము, దానిని పోషించే ప్రకృతి, పంచభూతాలు. ఈ రూపాలన్నింటిలో ఉండి**

[redacted] ప్రసాదమంతా ఆ "సత్-చిత్-ఆనంద" రూపుడైన భగవంతుని ఎరుక కలిగి, నిరంతరం ఆ నిరతిశయ ఆనందంలో జీవించుటకే! అని చెబుతారు. ఇది సద్గురువు రూపంలో ఆ దత్తాత్రేయుడు మనకు ఎరుక పరచవలసినదే! కనుక సద్గురు ప్రసాదమే !

ఈ విషయం శ్రీ స్వామి వారు శ్రీ సార్ కు చెప్పటం భలే చిత్రంగా జరిగింది. కారం, ఉప్పు, పులుపు, నూనె మొదలైనవి తినని నియమపాలనచే ఎప్పుడూ ప్రసాదం తినని శ్రీ సార్, ఒక జనవరి 1న శ్రీ స్వామి వారి వద్ద ప్రసాదం తీసుకెళ్దాం అనుకున్నారు. ఆ రోజు ప్రసాదం ఇచ్చేవారు ఎచ్చటికో వెళ్లి, తీర్థం మాత్రమే తీసుకుని వస్తూ కూడా "అయ్యో స్వామి వారి ప్రసాదం ఈరోజు అయినా తీసుకోలేదే!" అనుకుంటుంటే "అనుక్షణం నా ప్రసాదం తింటూ ప్రసాదం-ప్రసాదం అని కొట్టుకులాడతావే" అంటారు శ్రీ స్వామి! సార్ ఆ మాట స్వామి "ఎందుకు అలా అన్నారు?" అనుకోగానే, నిరంతరం గాలి పీల్చకుండా మనం ఉండగలమా ? నీరు ఎన్నోమార్లు త్రాగామా? నీరు, ఆహారం తీసుకొనే అన్ని మార్లు అది

[redacted]

భగవంతుని ప్రసాదము అని గుర్తిస్తున్నామా ? లేదు ! అది కృతఘ్నత అని "శ్రీ మాష్టారి భోదామృతం" లో తెలుపుతారు. దైవం-ప్రకృతి ద్వారా ఇచ్చే ప్రసాదాలు స్వీకరిస్తూనే వానిని ప్రసాదాలని సైతం గుర్తించక పోవటం కృతఘ్నత అని, ఇవి స్వీకరించేటప్పుడైన కనీసం సద్గురు స్మరణతో వారికి సమర్పించి స్వీకరించటం కృతజ్ఞత అని చెబుతారు.

ఇట్టి సద్గురు-దైవ ప్రసాదాలన్నీ గుర్తించకుంటే సద్గురు స్మరణ లోపించి, అసంతృప్తి, భయము, ఆందోళన మొదలైన వానికి దారితీస్తాయని శ్రీ మాష్టారు చెబుతారు. గుర్తించే మార్గాలు కొన్ని:


1. భగవంతునకు కాలం - మనస్సు సమర్పించటం.
2. కాకబలికి హృదయపూర్వక స్మరణతో ఏమి తిన్నా-త్రాగిన సమర్పించి తినటం, త్రాగటం.
3. మనకు ఇచ్చిన కర్తవ్యాన్ని క్షుణ్ణంగా వారిని మెప్పించేలా నిర్వర్తించ యత్నించటము.
4. ఆ కర్తవ్యం నిర్వహణ అన్ని ప్రసాదించిన భగవంతునికి సేవ ఎలా అవుతోందో గుర్తిస్తూ చేయడం (భావశుద్ధి).


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

5. మన చుట్టూ పర్యవేక్షించి ఉన్న ఆయన రూపాలకు కృతజ్ఞతగా-సేవగా చేయాడం (కర్మ సుకౌశలం).

**మనకు వచ్చే కష్టాలు - అనారోగ్యాలు మొదలైన వానిని సద్గురు ప్రసాదాలుగా భావించటం/గుర్తించటం ఎలా ?**

ఈ ప్రశ్నకు శ్రీ మాస్టారు, శ్రీ అలివేలు మంగమ్మ అమ్మగారు, శ్రీ సార్ల జీవిత సంఘటనలు చక్కటి ఆచరణాత్మక బోధ. శ్రీ మాస్టారి ప్రవచనాలలో మన చెడు సంస్కారాలు, వాటి ప్రభావంతో చేసిన చెడు కర్మలే ఇప్పటి కష్టాలు, ఇబ్బందులకు కారణాలు అని చెబుతారు. ఋణానుబంధము పూర్వకర్మ కారణం కాకుంటే ఆ కాలగతి, పరిస్థితులు మొదలైనవన్నీ అదే రీతి కూడటం సాధ్యం కావు అని చెబుతారు "పరిప్రశ్న"లో. **మన ప్రవర్తన, లేక ఎదుటివారు, మరో పరిస్థితిలో నిమిత్త కారణంగా కనిపించినా అంతటినీ నియమించి నడిపించే భగవంతుని ప్రసాదాలే ఈ కష్టాలు, అనారోగ్యాలు కూడా. మన పూర్వకర్మ క్షాళనకు - సంస్కారాల మార్పుకు ఇచ్చే తర్ఫీదుగా ఇచ్చే ప్రసాదములుగా గుర్తించమంటారు. ఈ సందర్భాలలో "కొత్తవి తగిలించు కోవద్దు" అన్నది, "నమే భక్త ప్రణస్యతి" అన్న మాష్టారి సూక్తులు మనకు మార్గదర్శకాలు. రాగ-ద్వేషాల లో, చింతలో మునిగిపోక మరింత గా సద్గురు స్మరణ చేయటమే ఆ పరిస్థితులు ప్రసాదాలుగా గుర్తించగల సామర్థ్యాన్ని ఇస్తుంది అంటారు.** సద్గురుని "అట్టి జీవితానుభవాలు

ప్రసాదాలుగా ఎలానో తెలుపమని హృదయ పూర్వకంగా ప్రార్థించటం" కూడా ఉత్తమైన మార్గం అని శ్రీ సార్ చెబుతారు.

శ్రీ మాస్టారు టిబెట్ యోగి మిలారేపా చరిత్రలో చెప్పిన "కర్మ సిద్ధాంతం" గూర్చి అవగాహన వల్ల మాత్రమే మనము అన్ని కష్టాలు-దుఃఖము నుండి బయటపడే మార్గం వైపు నడవగలమని చెబుతారు. మనసుకు అందని, అనుభవం కాని బోధ, సత్యము, మహాత్ములు-ఋషులు ఎరుక పరచుట వల్లనే మనకు అందాయి. మన దుఃఖరాహిత్య మార్గానికి మార్గదర్శకమైన ఇట్టి విజ్ఞానం మనసుకు భగవంతుడు ప్రసాదంగా అందించిన పోషణ అని శ్రీ మాస్టారు ప్రవచనాలలో చెబుతారు.

చిత్రగుప్తునిగా-అంతస్సాక్షిగా నిరంతరం మనలో ఉంటూ, మనకు అనుక్షణం సబ్కాన్షియస్ లెవెల్ లో వచ్చే ఆలోచనలతో సహా గుర్తిస్తూ, అబ్జర్వ్ చేస్తూ ఉండే దైవశక్తి ఎంత చిత్రము? అదే మనను పాలిస్తుందట! "మనము నిరంతరం గుర్తిస్తూ ఉండే ఆ దైవ శక్తిని గుర్తించే మార్గం ఒకటి ఉంది" అని, "ఈ విశ్వమంతటికీ ఆ (ఒకే) చైతన్యమే ఆధారం" అని మరల అనుభవజ్ఞులు అయిన మహాత్ములు-సద్గురు ప్రసాదంగానే

[redacted]

తెలియబడుతుంది, అని చెబుతారు. **మనం ఇప్పుడు టెక్నాలజీలో రీసెంట్ అడ్వాన్స్మెంట్ అనుకునే "ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్" కు గల ప్రత్యేక లక్షణం ఈ ప్రకృతిని (మనతో సహా) గుర్తించడమే! దాని నుండి నేర్చుకోవడమే! దానిని ఎంతో ప్రత్యేకము, విశేషంగా భావిస్తాము, నేటి ప్రపంచంలో. అలాంటిది నిరంతరం మనను గుర్తిస్తూ, అబ్జర్వ్ చేస్తూ రెస్పాన్స్ కూడా ఇస్తూ విశ్వమంతటికి (ఒక మాలకు దారంలా) సూత్రధారమైన గుర్తింపుకు "సూపర్ ఇంటెలిజెన్స్" వంటి ఏ పదాలు చాలావని, ఆ గుర్తింపును గుర్తిస్తే ఏకత్వమైన ఆ చైతన్యమే "సర్వ కారణ-కారణం" అనీ, "అన్ని జీవితానుభవాలను ప్రసాదించే భగవంతుడు" అని తెలుస్తుందని చెబుతారు. అట్టి అనుభవ జ్ఞానము వలన పూర్ణ తృప్తి శాంతి కలుగుతాయని తెలుపుతారు.**


ఆ ఎరుక సాధించిన, అలా ఎరుకుతో జీవించిన వారి జీవన విధానము, బోధలే, వారి సాంగత్యమే మనకు ఉత్తమ మార్గదర్శకమని శ్రీ మాస్టారి రచనలన్నీ తెలుపుతాయి. **కాలము-మనస్సు సద్గురునకు ఇవ్వటం తప్పక చేస్తూ, అన్ని జీవుల రూపంలో మన జీవనానికి ప్రసాదం అందిస్తు ఉన్నందుకు కృతజ్ఞతగా కాకబలి సమర్పించడం, మహాత్ముల ప్రత్యక్ష లేదా సమాధి దర్శనముల తో సాధ్యమైనంతగా వారి సన్నిధిలో గడపటం, భగవంతుడు మనకు ఇచ్చిన పనిని ఆయన సేవగా నిర్వర్తించడం, అన్ని జీవులలో స్వామి ఉన్నారన్న ఎరుకతో జీవించటం మొదలైన అన్ని రీతుల గురుసేవలో గడిపితే, సద్గురు ప్రసాదించగలిగిన అత్యుత్తమ ప్రసాదం "భగవత్ ప్రాప్తి", "భగవత్ అనుభవం" కలుగుతుందని శ్రీ సార్, శ్రీ మాష్టార్ల జీవనం తెలుపుతుంది.** **-సాయిరాం**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

మదన్ కుమార్ ఇలా చెపుతున్నారు:

ప్రార్థన : నా అనుభవాలన్నీ (ఇష్టమైనవి, కష్టమైనవి) నీ ప్రసాదములుగా స్వీకరించుదునుగాక!

మనం గుర్తించినా గుర్తించకపోయినా మన అనుభవాలన్నీ ఆయన ప్రసాదములే! అనుక్షణం మిమ్మల్ని కనిపెట్టి ఉండి, మీరు అడిగినదల్లా కాకుండా మీకు ఏది మంచో అదే చేస్తాను అని అభయమిచ్చారు శ్రీ మాస్టారు.

జబ్బును నయం చేయడానికి ఆపరేషన్ చేస్తున్న వైద్యుడికి ఇలా చేయండి, అలా చేయండి అని మనం చెప్పగలమా? అదే విధంగా మన గురించి సర్వం తెలిసిన ఆ సర్వజ్ఞ మూర్తికి మనకి ఏ సమయంలో ఏది మంచిదో తెలియదా? కష్టాన్ని గాని, సుఖాన్ని గాని ఎంత పాళ్ళలో ఇవ్వాలో తెలియదా? ఆ సర్వజ్ఞ మూర్తి యొక్క సర్వ సమర్థతను మరచి మనము స్వామి! నాకు ఇది చేయి, అది చేయి, ఇది ఇలానే చెయ్యి, అది అలానే చెయ్యి అని వాపోతుంటాము. అలా జరగని పక్షంలో దానికి కారణమైన వ్యక్తుల పట్ల సంఘటనల పట్ల అభిప్రాయాలను ఏర్పరచుకొని, వాటినే మననం చేస్తూ "సంస్కారాలుగా" తయారు చేసుకుంటున్నాం. అవి

[redacted]

భవిష్యత్తు జన్మలకు కారణం అవుతాయని గుర్తెరిగి విషాన్ని త్యజించినట్లు త్యజించమని మాస్టర్ గారు బోధ చేశారు.

2022 సంవత్సరంలో శ్రీ స్వామి వారు, శ్రీ సారు నాకు ఇది చేశారు, అది చేయలేదు అనేది కాకుండా అంతా మేమే చేస్తున్నాం అనే విశ్వాసాన్ని దృఢపరుస్తూ దివ్యమైన అనుభవాలను ప్రసాదించారు. అంతా వారే చేస్తున్నారు అనేది గుర్తించిన క్షణాలే జీవితం - లేకుంటే (మరుపే) మరణం.

ఈ సంవత్సరంలో ఆ మహనీయుడు నాకు ప్రసాదించిన దివ్య అనుభవాలు.

1. నేను ప్రాణంగా ప్రేమించే నా తండ్రిని, మేనమామను భౌతికంగా దూరం చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ ఈ బాధను, క్షోభను మేము భరించలేము అన్న వారి ప్రార్థనలను మన్నించే ఆ మహనీయుడు వారి ఇరువురిని తన చెంతకు తీసుకున్నాడేమో!

2. తండ్రిగారి కర్మకాండ అయిన రోజున రాత్రి స్వప్నంలో శ్రీ మాస్టారు, శ్రీ సారు సమాధులు మా ఇంటి యందు దర్శనమివ్వడం ద్వారా నీ తండ్రిని, మామను మేమే తీసుకెళ్లామని నీ (కన్న తండ్రి వలె) ఇహపర బాధ్యతలు అన్నీ మావే అని బోధించారు అనిపించింది.

3. మా తమ్మునికి, మరదలుకు గవర్నమెంట్ డాక్టర్లు గాను, మా అక్క పిల్లలకు సాఫ్ట్వేర్ ఉద్యోగాలు ప్రసాదించారు.

[redacted]

4. నా సంకల్పం లేకపోయినా గురు బంధువుల ద్వారా వివిధ పరిస్థితులను, కారణాలను ఏర్పరిచి నా ఆర్థిక స్తోమతకు మించి గొలగమూడి లో నివాసాన్ని ప్రసాదించారు.

5. నా ఉద్యోగ బాధ్యతను ఆయన సేవగా చేయడానికి ప్రయత్నిస్తుండడాన్ని ప్రోత్సహిస్తూ ప్రమోషన్ ఇప్పించారు.

6. ప్రతిరోజు పిల్లల సత్సంగము, వారాంతంలో పెద్దల సత్సంగము ద్వారా ఆయన పట్ల మన విశ్వాసాన్ని పెంపొందించే వాతావరణాన్ని కల్పించే గురు బంధువులను ప్రసాదించారు.

అది, ఇది అని కాకుండా సర్వము అనుక్షణం ఆయన ప్రసాదమే, ఆయన నా లోపల బయట ఉంటూ నిరంతరం తనని గుర్తించమని ఎదురుచూస్తున్నారు! అనుక్షణం ఆయన ఉనికిని గుర్తించేది ఎన్నటికో?

ప్రసాద్ కు సార్ చేసిన మేలును గుర్తుంచుకుని కృతజ్ఞతగా ఉండటం కూడా సార్ కృప వల్లే ఎలా సాధ్యమయ్యిందో చెబుతున్నాడు. 1999 డిసెంబర్ లో సార్ వాళ్ళింటి ముందర వరండాలో గోడ దగ్గర కూర్చుని చెపుతున్నారు. ప్రసాద్ గేట్ కి ఆనుకుని సార్ చెపుతున్న పాయింట్స్ నోట్బుక్ లో వ్రాస్తున్నాడు. పైగా సార్ కి, ప్రసాద్ కి మధ్య 5 అడుగుల పైన దూరం ఉంది. పైగా ప్రసాద్ గురించి సార్ కి తెలియదు.

[redacted]

సార్ చెపుతూ భగవంతునికి మన నుండి ఏమి కావాలి? మన కాలము, మనస్సు, కృతజ్ఞతా భావము అని చెప్పారు. ప్రసాద్ వ్రాస్తూ కృతజ్ఞత లేదా కృతఘ్నత అనే సందేహం వచ్చింది. ఈ విషయం సార్ కి చెప్పలేదు. అదే సమయంలో సార్ ప్రసాద్ తో ఏమి వ్రాస్తున్నావు అని అడిగారు. వెంటనే ప్రసాద్ కు కృతజ్ఞత సరైన పదం అని తెలిసి ఆ పదాన్ని నోట్ బుక్ లో వ్రాసుకున్నాడు. అదేమీ చిత్రమో పెద్దలంటే గౌరవం ఉన్న ప్రసాద్ సార్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాలని కూడా ప్రయత్నం చెయ్యలేదు. సార్ మరలా ఎన్నడూ అడగలేదు. సార్ యొక్క దివ్య వాక్కు వల్ల  అతనికి లేని కృతజ్ఞతా భావం అంకురించింది.

దమ్మ పేట లో ఒక సత్సంగ సభ్యు రాలికి వరుసగా కష్టాలు వచ్చాయి. ఆమె మాష్టార్ని తలచుకుంటూ “మాష్టారు మీరు ఇప్పుడు నాతోనే ఉన్నారు. అన్న అనుభవం ఇచ్చారంటే ఈ కష్టాలన్నీ సంతోషంగా భరించగలను.” అని చెప్పుకుంది. ఆ రోజు ధ్యానము అని మాష్టారి పటం ముందు కూర్చుంటే ఆమెకు వేనక నుండి నడ్డిమీద గట్టిగా చరిచారు మాష్టారు. ఆమె మాష్టారు తనతో ఉన్నారు అని సంతోషంతో కష్టాలను తీసుకోగలిగారు.


🙏🙏🙏


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

2-1-2004

సాయంత్రం ఆరతి తర్వాత:

సాక్షి (విరూపాక్షం - ఏది నిజం లోనిది)


- ఇది బాగా గుర్తు ఉంటే బలహీనతలు తొలగుతాయి. బలహీనతల్ని వివేక విచారాలతో తీసేయాలి.
- గురువుకి హృదయపూర్వకంగా చెప్పుకుంటూ వివేక విచారంతో బలహీనతల్ని తొలగించుకో ప్రయత్నం చెయ్యాలి.
- గురువుకి అనన్యంగా సేవ చేస్తేనే ఆయన బలహీనతలని పూర్తిగా తీస్తాడు. అలా చేయలేనప్పుడు వివేక విచారాలే శరణ్యం.
- స్వామి సేవకుడు ఒకతని యొక్క బలహీనతలు- ఒక అమ్మాయిని పెళ్లి చేసుకోమని అడగటం, మాస్టారి దగ్గర కెళ్ళినప్పుడు ఒక అమ్మాయి ని చూస్తూ ఉండటం ఆడవాళ్ళ మధ్యలో కూర్చుని ఉండటం. ఆ అమ్మాయి అమ్మగారికి చెప్తే అమ్మ గారు విక్రమ్ కి చెప్పారు. విక్రమ్ వార్నింగ్ ఇచ్చాడు రక్తం కళ్ల చూస్తామని, మాస్టారు గారు ఉన్నారు కాబట్టి ఊరుకుంటున్నామని! ఆడవాళ్ళ చేత కాళ్లు ఒత్తిమ్చుకోవటం. గురుసేవ చేసినా ఇలాంటి బలహీనతలని తొలగించు కోకపోతే మహా ప్రమాదం. సాయిబాబా రమణ మహర్షి ఎంతో జాగ్రత్తగా ఉండేవారు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

కదా! వాళ్ళ కంటె మనం గొప్పవాళ్ళమా! అందువల్ల వివేక విచారణతో ఇలాంటి బలహీనతలని తొలగించుకోవాలి.

- గురువు యొక్క మాట ఆచరిస్తే సాధన అంతా చాలా తేలిక అయిపోతుంది. ప్రాణానికి తెగించి చేస్తూ ఆయనే దిక్కు అని చేస్తే చాలా సులభం అవుతుంది. ప్రాణం మీద తీపి ఉంటే ఏమీ ప్రయోజనం లేదు.
- సార్ ని "పిచ్చివాడు అయ్యాడు" అన్నప్పుడు భగవంతుని రుచి అనుభవమై ఈ సంసారం భార్య మొదలైనవి ఏమీ వద్దు అదే కావాలి అనిపించింది.
- Live in the present అన్న మాస్టారి మాటను ఆచరించారు. ఉప్పు కారం పులుపు లేకుండా తినటం ఎంతో కష్టతరమైనా మాస్టారు చెప్పారని చేశారు. అంతే మిగిలినదంతా తేలికై పోయింది.
- ఇప్పుడు ఆహార విషయంలో చాలా టైట్ చేశారు. రెండు లోటాలు జావ తాగుతున్నారు. "ఆ! నేను దేనికైనా రెడీ" అని స్వామి తో చెప్పారు. అన్నింటికీ తెగించి ఏమి అవసరం లేదు అన్ని లెక్కలు పెట్టి ఉంచారు. సుమతి (సార్ వాళ్ళ కూతురు) చూస్తే అన్ని లెక్కలు తెలిసిపోతాయి.

- భగవంతుడు మన నుండి కోరేది మన హృదయము-కాలము. హృదయపూర్వకంగా ఆయన్ని పూజించాలి. ఇలా చేస్తూ ఉంటే పుణ్యం పెరుగుతుంది. అనంత పుణ్యం లభిస్తుంది.

# శ్రీ సార్ లెటర్లు

## 15-07-2005 న లక్ష్మక్క గారికి: స్వామి వారి రక్షణ

గొలగమూడి

15-07-2005


పూజ్య లక్ష్మక్క గారికి సుబ్బరామయ్య శ్రీ స్వామివారి ఆశీస్సులు తెలుపుతూ వ్రాయడం. మీ లెటర్ చేరింది. **ఆ మహనీయుని ఆశ్రయించడంలో మన పుణ్యం ఇమిడి ఉంది. మనం క్రింద పడుతున్నా వారు మనలను పడనివ్వరు.** రోశిరెడ్డి కుమారుని బండి, ఎద్దులు, మనిషిని ఎలా రక్షించారు. **మనకు కష్టాలు కలగడం మన మంచి కొరకే అని భావిస్తూ వారి వైపు చూస్తుంటే చాలు. మనం చలనం లేని విశ్వాసముతో వారినంటి పెట్టుకోవడమే మన ప్రయత్నమంతా**. పోయే వాళ్లను పోనిచ్చేదే గదయ్యా అనే మాట మనకు వర్తించదు. వారు చీటీల ద్వారా చెప్పిన మాటకి మనం అంటిపెట్టుకుని నడుచుకుంటున్నాము. పోయే వాళ్లను పోనిచ్చేదే గదయ్యా అన్న వాళ్ళ సంగతంతా చాలా ఘోరం. శ్రీ స్వామి వారు ప్రత్యక్షంగా శరీరముతో ఉండగా చెప్పిన మాటను వాళ్ళు ఖాతరు చేయలేదు. కత్తితో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

వారితో మనం పోల్చుకుని అలా మనమూ అవుతామని భయపడవద్దు. సర్వ హృదయాంతర్వర్తియైన ఆ మహనీయుడు మనలను తప్పక నడిపించి గట్టెక్కిస్తాడు.

**భయము, ఆందోళన, దుఃఖము కాస్త కూడా దరిచేరకుండా చూసుకోవాలి. భయము, ఆందోళన ఎంత ఎక్కువగా ఉంటే అంత ఎక్కువగా వారి సర్వసమర్ధత్వము మర్చిపోయామని అర్థం**.

బస్సులో రిజర్వ్ చేసిన టికెట్లు క్యాన్సిల్ చేయించింది వారే. హైదరాబాద్ డాక్టర్ మిమ్మలను వెంటనే రమ్మనకుండా కాగితం మీద వ్రాసిస్తాను అని అనిపించింది ఆయనే. మద్రాసు డాక్టరు 15 రోజులకు మందులు వ్రాసేనట్లు చేసింది వారే. 15 ఆగస్టు వస్తుంది. ఆగస్టులో పరీక్ష రాశాకనే హైదరాబాద్ ప్రయాణం. అప్పుడు కూడా డాక్టర్ గారు రమ్మంటే వెళ్ళుతాము.

ఇక్కడ ఒక వ్యక్తి 40 రోజులు ఉండాలన్నారు. సరేనన్నాను. వారు వచ్చిన పని స్వామి కంటే ముఖ్యం, ప్రేమికుల సంభాషణలని నాకు ఎలా తెలుస్తుంది. ఒక వ్యక్తి రాత్రి 12 గంటలప్పుడు మాట్లాడుకుంటుంటే చూసి చెప్పాడు. నేను పట్టించుకోలేదు. ఆమెకు వార్నింగ్ ఇచ్చాను. అప్పుడు ఆమె ఆ వ్యక్తి మా ఎదురింటి వాడని నాకు చెప్పాలా. స్వామిని గురించి అడిగితే చెప్పాను అంతే అన్నది. తెల్లవారి మరికొన్ని వివరాలు తెలిసాయి. మొదట ఆమె చెప్పిన మాటలకు రెండవసారి పిలిచి అడిగినప్పుడు చెప్పిన మాటలకు

[redacted] చెప్పారు. వారి ప్రేమ విఫలమై టీ త్రాగి చనిపోవాలని మందు సీసాలు ఉంటే చూశామని చెప్పారు. వారు  త్రాగి ఉంటే ముందు నన్ను పోలీసులు తీసుకుపోతారు. **అందరి ద్వారా చేసేది ఆ మహనీయుడే నిండు హృదయంతో వారిని ఆశ్రయించడమే మన కర్తవ్యము.**

పెసల సుబ్బరామయ్య

********* సద్గురు దేవా శరణం శరణం *********

## 27-8-05న శ్రీమతి లక్ష్మక్కకి: మాస్టారి అడుగు జాడలలో నడిచేందుకు తీవ్ర ప్రయత్నం చేయాలి

గొలగమూడి,

27-8-05

పూజ్య గురు బంధువులైన లక్ష్మక్క గారికి చి||సాయికి శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా కలుగవలెనని ప్రార్థిస్తూ పె.సు. వ్రాయడం. **శ్రీ స్వామివారి అడుగుజాడలలో గానీ శ్రీ మాస్టారి అడుగుజాడలలో కానీ శ్రీ సాయీశుని మార్గములో మనం సంపూర్ణంగా నడవలేకపోయినా ఫరవాలేదు. నడిచేందుకు తీవ్ర ప్రయత్నమైనను చేయాలి. తీవ్ర ప్రయత్నం కూడా చేయలేకున్నామంటే ఆ మహనీయులు ఆంగీకరిచరు.** వారేమి మనలను మితిమీరిన కష్టం చేయమనడం లేదు. మనస్సంతా వారి కర్పించమనడమూ లేదు. **ప్రతి నిత్యము కొంతకాలం వదలకుండా నామం చేయమనుచున్నారు. అన్నం బయట పెట్టేటప్పుడు మన కృతజ్ఞతా భావం ఎంత తీవ్రంగా హృదయ స్పందనతో ఉంటుందో చూచుకోమన్నారు**. ఈ

[redacted]

భేధముంది. నేను శారీరక బలములో చాలా బలహీనుడనయ్యాను. కానీ నా భావనలో చాలా మార్పు వచ్చింది. **మంచినీళ్ళు త్రాగుతుంటే పంచభూతాత్మ స్వరూపాయ నమః అనే మాట రోజులో ఎన్నిమార్లు త్రాగితే అన్ని మార్లు గుర్తు రావడం ఎంత విచిత్రమో గదా!**

మందిరం వాళ్ళు పూజ చేయవద్దు అంటే ఇంతకు ముందు వాదనకు దిగేవాణ్ని. కానీ నేడు అంతయూ మన మేలునకే. **శ్రీ స్వామి సర్వ సమర్ధులు గనుక ఇది నా మంచికే అనే భావన చెదరకుండా ఉంది.** ఇది నాకే విచిత్రంగా ఉంది. ఇది ప్రతి ఒక్కరికీ వర్తిస్తుంది. సప్త సముద్రాల అవతల ఉన్నా నిన్ను కాపాడుతానని సాయికి వారి గురువు చెప్పినా సాయికి కష్టాలు తప్పాయా. కుస్తీలో ఓడిపోయి ఊరి వెలుపల ఉన్నాడు. అందరూ తెచ్చుకునే నీటి తొట్టిలో తన డబ్బాను ముంచ నివ్వలేదు. అంతటి మహానీయునే చంపాలని కర్ర ఎత్తాడు. వెలుగులోకి రాని ఇంకెన్ని బాధలు పడ్డాడో. మాష్టారి గారికి ఆ పూటకు బియ్యం లేవు. ఇంటి బాడుగ కట్టగలడా. భార్య వైద్యానికెట్లా? వచ్చే అతిధులనేమి చేయాలి. కులభ్రష్టుడని వెలివేయడం, తన సొమ్ము తిన్నవారే తనపై దుమ్మెత్తి పోయడం. వారికే తప్పనివి మనకు తప్పవు గదా? **అంతయూ మన మంచికే.**

**పె.సుబ్బరామయ్య.**

*********** సద్గురు దేవా శరణం శరణం *********

[Work is worship]

ప్రసాద్ : లేదు సార్! ఇప్పుడు మీరు వ్రాసారే, విద్యార్థులకు అని వ్రాసారే. దాంట్లో డబ్బులు బాగా సంపాదించచ్చు, కానీ సబ్జెక్టు లో ఎంత నిష్ణాతులయ్యారో తెలియదు అని.

సార్ : అంతే!

ప్రసాద్: నాదీ అంతే సార్! నాకేదో డబ్బులు వస్తున్నాయి, అనే కానీ ఏం తెలియదు సార్ నాకు.

సార్: నిజమే! ఇప్పుడు ధర్మం ధర్మం ధర్మం అంటాము. సత్యం-ధర్మం అని ఆయన కొట్టుకున్నాడు. ఆయన సత్యం-ధర్మం అని కొట్టుకుంటే మనమేమి ఆచరిస్తున్నాము ధర్మము? మనమేదో ఆచరిస్తున్నాము అని అనుకుంటాము. ఎందుకని? డబ్బులు మరింత వస్తున్నాయని. నాకు నెలకు యాభై వేలో, లక్ష రూపాయలో జీతం వచ్చిందయ్యా! ఆ నేను పెద్ద మగాడ్ని కదా! అందుకని కదా నాకు జీతం ఇస్తున్నారు అనుకుంటాము. ఆ నా కొడుకులకి ఇచ్చే వాళ్లకి తెలుసా? శేషగిరి రావు ఎక్కడ ఉన్నాడో, చచ్చాడు.

[redacted]

రావు. అయన కూతురు కూడా వచ్చింది. బాగానే ఉన్నాడంట తిరుగుతున్నాడంట! ఏమంటారో తెలుసా? కుక్క వచ్చినా ముందొస్తే కుర్చీలో కూర్చోపెడతారోయ్! అది మంచోడు, చెడ్డోడు అని లేదంట! కుక్క అయినా చాలు. సీనియారిటీ ఉంటే చాలు కుర్చీలో కూర్చుంటాడు. డబ్బులు డ్రా చేస్తూ ఉంటాడు ఎక్కువ. వాడు ఏం చేసినాడని లే! మా కొండయ్య అని ఉండేది. శుద్ధ తెలివి తక్కువోడు. శ్రీనివాస రావు ఉంటే ఆయన ఇంకా తెలివి తక్కువోడు! రాకరాక సెకండ్ గ్రేడ్ లో ఉండే తెలివి తేటలు కూడా లేవు వారికి. వాళ్ళ తెలివి వేరే! ఏమి లాభము? అట్లా మనము ఒక ఉద్యోగంలో పోయినామైనా డబ్బు కాదు, సాయిబాబా ని (ఎంత) మెప్పించే దెట్లా అనేది చూసుకోవాలా! ఉద్యోగం ఏందీ బోడి? వస్తది! డబ్బులు, డబ్బులు వచ్చినామైన తెల్లారిపోద్దా నాకు? నాకు ఉంది ఇంత మూట ఏమి చేసుకోను? ఇదిగో! మూట తగిలించుకోని! (నవ్వులు) కాబట్టి డబ్బులు క్రైటీరియా కాదు. మనము సంపాదించేది క్రైటీరియా కాదు. సాయిబాబాను ఎంత మెప్పించినాము?, స్వామిని ఎంత మెప్పించినాము? అనేది క్రైటీరియా

[redacted]


గా తీసుకోవాలా. అట్లా ఆయనను మెప్పించటానికి నీకిచ్చిన పనిని క్షుణ్ణంగా చేయగలిగి ఉండాలి. ఎవ్వరూ చేయలేనంతగా చేయగలిగి ఉండాలా! అంటే మన దగ్గర బేసిక్ గా ఉండాలా knowledge. నాకు చెప్పటమే చేతగాక పోతే టీచర్ గా నేనేం చేస్తాను. నేను పేర్లు చెప్పకూడదు మా టీచెర్సే ఉన్నారు. గైడ్ లు పెట్టుకొని చెపుతారు. గైడ్ లే పెట్టి నోట్స్ చెప్పేసేది. ఈ పిల్లకాయలు కాలాంతక పిల్లకాయలు. చల్లగా వస్తారు. ఈయనకు తెలుసు (వేణు సార్ ను చూపెడుతూ), రామరాజు అయ్యవారు. (నవ్వులు). వెనక నుండి వచ్చి ఇదేం గైడ్ అని చూస్తాడు వాడు. ఒరేయ్ స్వస్తిక్ గైడ్ రా! మనం తలా ఒకటి కొనేసుకుంటే పోతుంది! టపటపా డబ్బులు తీసుకొచ్చి ఇస్తారు అయ్యవారి చేతికి. వేరే అయ్యవార్లు పోయి వస్తుంటారు రోజూ! తలా ఒక గైడ్ ఉంటుంది, వీడు పేనా తిరగ త్రిప్పి రాస్తుంటాడు. ఆయన చెప్పినప్పుడు. చెపుతూ చెపుతూ ఆయన నిద్ర కూడా పోతాడు. ఏమిటయ్యా లాభం? ఇట్లుండే వాళ్లు కాదు. ఇంకొకడు ఉన్నాడు. ఒక్క రవ్వంత ఉంది సరుకు. సరుకుంది కానీ క్లాస్ లో చెప్పడు. ఇంట్లో చెప్పుకుంటాడు ప్రైవేటు! ఇక్కడొచ్చే సరికి ఏమి చెప్పేది లేదు. సిగరెట్లు తెచ్చేదీనూ, బయట


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

తాగుతుంటాడు. వరండాలోనే తాగుతుంటాడు ప్రసాద్ అయ్యవారు, లెక్కలు!

నాగేశ్వర రావు సార్ (దమ్మ పేట): డ్యూటీ టైం లో?

సార్: స్కూల్ క్లాస్ రూమ్ టైం లో సార్! విత్ ఇన్ టైం అంటే మనకు క్లాస్ లేనప్పుడు తాగినా అదో రకం. ఇక్కడ క్లాస్ లో పిల్లకాయలు ఏమో గోల చేసుకుంటుంటే సిగరెట్లు తాగుతూ మాట్లాడుతూ ఉంటాడు మనిషితో.

వేణు సార్: సార్! అది చెప్పక పోయినా ఫర్లేదు. కానీ కొన్ని చాప్టర్లు ఇంటెన్షనల్ గా ఇవి వద్దులే తీసేద్దాం.

సార్: అంతే! అవి రావుగా వాటిల్లో

వేణు సార్: అలా అనకపోయినా కూడా ప్రిపేర్ అన్నా అవుతాము. ఇవి వద్దులే అని నెగటివ్ ఫీడింగ్ వేశాడో, ఇవి వద్దులే సారే, వద్దని చెప్పాడు అని మేము ఎక్స్పీరియన్స్ చేసాము.

నాగేశ్వరరావు సార్: ఓమిటెడ్ సార్ అవి!

వేణు సార్: ఒమిటెడ్ కావు సార్, ఉన్నవి

సార్: ఉన్నవి. చెప్పడు.

[redacted]

వేణు సార్: ఉన్నవి అన్నమాట. ఎవడు అన్నా ప్రాక్టీస్ చేసుకున్నా చదువుకుంటాడు కదా! వద్దులే

నాగేశ్వర రావు సార్: ఆయనకు రాదు! ఆయనకు చెప్పటం రాదు!

సార్: రాదు కాదు! వస్తే కూడా ఈ గొడవల్లో సిగరెట్ త్రాగే గొడవల్లో ఉండేవాడు ఎలా చెపుతాడు సార్?

వేణు సార్: రాదని కాదు. అది ఎవ్వడికీ అర్ధం కాదు, ఒక్కడికో ఇద్దరికో అర్ధమవుతుంది. ఎందుకు టైం వేస్ట్ చేసేది వద్దులే అంటాడు.

సార్: అది స్వామిని మెప్పించే పని కాదు సార్! కాన్సర్ వచ్చి చచ్చాడు. Within 10 years of service he died (10 సంవత్సరాల సర్వీస్ లో అతను చనిపోయాడు). నా నావకు చుక్కాని లేని నావై పోయింది. నాది అయిపొయింది. అని జాబు వ్రాస్తాడు. చుక్కాని లేని నావై పోయిందంట! ఎట్ట పోతున్నాడో తెలియదు. ఏం లాభము? ఇంత సంపాదించావయ్యా నీవు బొచ్చు అంతాను, ఆ బొచ్చు అంతా అమ్ముకుంటే ఎంత వస్తుంది? నువ్వు పోయి చస్తివి. కొడుకు దిక్కు లేని వాళ్ళయ్యే, పెళ్ళాం దిక్కులేని

[redacted]


వాళ్ళయ్యే! వాళ్లప్పుడో మంచి పూజ చేసుంటే మంచి ఉద్యోగాలు వచ్చే! పెళ్ళాంకి ఉద్యోగం! కొడుకులకు ఉద్యోగం వచ్చింది. అంటే 10 సంవత్సరాలు తంటాలు పడ్డారు వాళ్లు పాపం! చదవద్దా సార్! చదివించొద్దా వాళ్ళని. ఆ పెన్షన్ ఎంత వస్తుంది సార్ వాళ్లకి భార్యకి ? హాఫ్ పెన్షన్ వస్తుంది. 10 ఇయర్స్ సర్వీస్ లో ఏమొస్తుంది ఆమెకు బొచ్చు! అట్లుంటుంది. **మనం భగవంతుడిని మెప్పిచాలి కానీ భగవంతుడిని మెప్పించాలంటే కత్తికి పదును పెట్టుకోవాలి ఇప్పుడు.** ఇప్పుడు పదును పెట్టుకోవలసిన టైం లో laziness లో ఉంటే, laziness ఉంటే ఎట్లా అయ్యా? లేచాడు. భగవంతుడు అంతటా ఉంటాడు. గమనిస్తూనే ఉంటాడు మనం చేసేది, మన రెడ్ టేపిజమూ, సోమరితనము ఇవన్నీ! మొట్టమొదట నిద్ర లేస్తూనే ముందు దాన్ని వదిలించుకునేదానికి చూడాలయ్యా! ఏంటీ? సోమరితనం. నిద్ర లేచిన మొదలుకుని పడుకునే దాకా సోమరితనం చేరకుండా ఉండేదానికి చూసుకోవాలి. ఇది వచ్చిన దంటే శత్రువు లోపల చేరి గీరుతూ ఉంటాడు. చిన్నంగా పోనిస్తూ ఉంటాడు మనల్ని. Deteriorate చేయటమే, Deteriorate చేయటమే ఇంకేమిలా! నాశనం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

[redacted]

చేస్తాడు. ఎంత నాశనం చేస్తాడంటే నా అనుభవం నిన్ను (ప్రసాద్ ని చూపిస్తూ) నేను అనటం లేదు. ఎక్కువ తినిపిస్తాడు ముందు, అప్పుడు కానీ సోమరితనం ఎక్కువ రాదు. ఎక్కువ తినిపిస్తే సోమరితనం వస్తుంది. అక్కడ కూర్చున్నపుడు 4 ఇడ్లీలు తిని లేచేది లే, 8 ఇడ్లీలు తినాలా, ఎందుకు అంటే ఏమో దొంగాకలి. అంతా ఆకలై పోయినట్లు.

ప్రసాద్: శక్తి వస్తుందనే ఒక అపోహ !

సార్: ఆ అపోహ. శక్తి రాదు. నిద్ర వస్తుంది. శక్తి ఉండి పని చేసినట్లే ఉంటుంది కానీ ఆ పని ఫ్రూడ్ గా చెయ్యము.

శివరత్నం : శక్తి పోయి మత్తు వస్తుంది.

సార్ : ఆ! (నవ్వులు) శక్తి పోయి మత్తు వస్తుంది. దాన్ని రానీయకుండా చేసుకోవాలి. ఫస్ట్ రావాల్సింది రోజులో డే అంతా బళ్ళేదు. నెల బళ్ళేదు. వారం బళ్ళేదు. అయ్యా ఏ రోజుకా రోజు ఎంత వచ్చింది? ఈ లేజీతనం? ఆ లేజీ తనాన్ని పోగొట్టుకొని ఆక్టివ్ గా లేయాల. ఎట్లా లేయాల. ఆక్టివ్ గా లేచి ఆక్టివ్ గా పార్టిసిపేట్ చేయాల వర్క్ లో. ఆయన రాత్రంతా నిద్ర పుచ్చినాడు కదా! నాలుగున్నర గంటల సేపు, ఐదు గంటల సేపు, ఆరు గంటల సేపు

[redacted]

నిద్ర పుస్తున్నాడు. నాబోటి ముండాకొడుకుని 8 గంటల సేపు నిద్రపుస్తున్నాడు. ఐపోయింది. 70 కి దగ్గర కోస్తున్నాము. అందువలన మీరు నిద్ర పోవాలిరా ముండాకొడుకుల్లారా అన్నాడు. నిద్ర పోకుండా కూడా చేస్తున్నాడు. నిద్ర పోబళ్ళేదురా ముందు నాకొడకా అంటాడాయన! ఆ! మనం తింటుంటిమే, ఈ తినే దగ్గర కానీ కొడితే దెబ్బ, ఆయనేమీ కొట్టకుండా ఉండడు. మనం కొట్టకున్నా ఆయన కొడతుంటాడు.

నగేష్: రాత్రి బలమొచ్చోస్తుందని ఇంత పెరుగు ప్యాకెట్ తీసుకుని అరటి పండు తిన్నాను సార్, అది మొత్తం వాంతి.

సార్: వాంతి (నవ్వుతూ). అట్లా మంచి పని చేస్తాడు. అట్లా భలే చేస్తాడు. వాంతులు పెట్టేస్తాడు. లేదంటే (సార్ తమని ఉద్దేశిస్తూ) ఇట్లా రోగం పెట్టేస్తాడు. కాబట్టి అట్లా చేస్తూ ఉంటే, ఆ భరద్వాజ మాస్టారు అదొక్కటి వ్రాయాలి. ఆమె అనుభవం. గోవిందప్పది. మన మిచ్చిన మాటను తప్పక చెల్లించాలి అనేటటు వంటిది పెట్టుకోవాలి. స్వామి మాట ఇచ్చి కదయ్యా నువ్వు ఇక్కడ ఉండటం. ఆయన ఇక్కడ ఉండటం. ఆయన ఆడ నుండి రావటం ఎందుకు? స్వామికి మాట ఇచ్చినాడు. నేను సాధ్యమైనంత సేపు

[redacted]

వారం వారం వస్తాను స్వామి! సాధ్యం కాకుండా వాళ్ళ డ్యూటీలు పడితే మనమేం చేయటానికి లే! డ్యూటీలు పడుతుంటే పోతుంటాము అని వస్తున్నాడు. అట్లా చెప్పుకున్న మాటను, ఇచ్చిన మాట తప్పక చెల్లించు, ఓర్పుతో విశ్వాసంతో ఉండు అంటాడే! ఓర్పుతో ఉండు అంటే గమ్మున ఉండమనా? లెజినెస్ పెట్టుకుని? లేజీనెస్ లేకుండా ఉండాలా పొద్దులస్తం. ఒక లాగ్ అఫ్ వుడ్ లాగా ఆయన దగ్గర పడి ఉంటే ఏమి ప్రయోజనం చెప్పు? వెంకయ్య స్వామి దగ్గర నేను పడి ఉన్నాను. ఏమిటి లాభం నా వల్ల ఇప్పుడు ? ఏమీ లాభం లే! అది అయినా కొంత వ్రాస్తే కదా రవ్వంతైనా! నీకెందుకు వ్రాయొద్దు అంటారు మా వాళ్ళు. మా వాళ్ళ వ్రాయొద్దు అంటే ఆయన పుల్ల పోట్లు వేస్తుంటారు ప్రక్కన చేరి. లంజాకొడకా ఇంట్లో కూర్చోపెట్టి, సకల సౌభాగ్యాలు అన్నీ నీకు ఇచ్చి, ఏమయ్యా తేనే తీసుకొని ఇచ్చా! ఫుడ్ మార్చమని ఆ రవి ఒకే పోడు, విద్యానగర్ రవి. ఫుడ్ మార్చాలంటే ఇడ్లీ లు పెడుతుండా ఇప్పుడు ! ఆ రవ్వ-గువ్వ ఆకుకూర అన్నం ఎత్తి పారేసి దాంట్లోకి నిమ్మకాయ కావాలంటే ఇచ్చే, అది అది కాదని ఎర్రగడ్డ దంచి మెత్తంగా చేసి పెడితే దాంట్లోకి అద్దతా! **ఇన్ని తీసుకు వచ్చి**

[redacted]

**పెట్టాడే గమ్మున ఇంట్లో కూర్చుంటే, ఎంత పుణ్యం చేసామయ్యో మనం?** ఆ బయట ఉండే వాళ్లకి ఏం చిక్కుతోందయ్యా? బెగ్గర్స్ కి ఏం చిక్కద్ది పాపం ? నాకు అది తినేటప్పుడు అనిపిస్తుంది అన్నమాట. బెగ్గర్స్ కి ఏం చిక్కుతోంది? మనం ఆ రోజు నువ్వే అనుకుంటా? ఆమె ఇట్లా దోగాడే ముడ్డితో పరుగెత్తుకుంటూ వచ్చి నా కాళ్ళు పట్టుకునామెను తీసుకు పోయింది. నువ్వో లేకుంటే ఆ బుజ్జమ్మో. ఒకామె సార్ బ్రెస్ట్ మీద ఏమి లేదు. ముసలామె పాపం నడవలేదు. డేక్కుంటూ వస్తోంది బురదలో, సీట్ మీద గుడ్డ ఏడ ఉంటుంది. వెనక్కి పోయుండలా, అట్లనే వస్తోంది ఫుల్ ఫీవర్! ఒక మాత్ర కావాలయ్యా ఒక మాత్ర కావాలి అని కాళ్ళు పట్టుకుంది. ఆమైన మదర్ తెరిసా ఆశ్రమానికి తరిమేసినా! మరి ఆమె ఏమి తింటోంది? మనకి తేనిచ్చా! నిమ్మకాయ ఇచ్చా! ఎర్రగడ్డలు తొక్కి పెట్టా! ఇడ్లీలు పెట్టుకుంటూనే రవ్వ పెట్టుకుంటే గ్యాస్ స్టవ్ ఇచ్చెనే! ఇంత చేసాడే ఇంట్లో కూర్చోనబెట్టి! వాళ్ల స్థితిలో లేము మనం! దాన్ని కంపేర్ చేసుకోమంటాడు భరద్వాజ్ మాస్టర్. **అన్ని సౌభాగ్యాలు ఇచ్చిన మనం ఏమి చేస్తున్నాము?** రాయ శత్రువు గారు బాగా తినండి. బాగా భోంచేయండి నా లోపల

[redacted]

కూర్చునేదిను. లెజినెస్. ఈ పండును తయారు చేస్తుంది. ఎంతసేపటికి పొంచే ఉంటారంట. సైతాన్ గాడు సైతాన్ పొంచి ఉంటారంటయ్యా. ఆడం అండ్ ఈవ్ చరిత్రలో ఎంది? నువ్వు తిను తిను తిను ఈ పండు. నిషేధం పండు నీవు తిను అంటాడు. అది పైకి చెప్పే కథ దేవుని ఆజ్ఞలు ఉల్లంఘించు అంట అది ఇంక నేమీ లే! ఈ చెట్టు పండ్లు తినబాక అన్నాడు. ఆ చెట్టు అంటే దేవుడు పండ్లు అంటే ఆయన చెప్పిన గైడ్లైన్స్. ఈ గైడ్లైన్స్ ను ఉల్లంఘించు, ఉల్లంఘించు అని చెప్తూ ఉంటారంట సైతాన్. ఎప్పుడో వీక్ పాయింట్ వచ్చింది పడిపోయింది. పడిపోయింది కాబట్టి మనకు అంతా వచ్చింది ఈ జబ్బులు. ఈ జబ్బును రెశిస్ట్ చేయాలి (సశేషం)

శ్రీ సచ్చిదానంద సద్గురు భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి మహారాజ్ కీ జై


జై గురుదేవ దత్త


శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

# మహాత్ముల వాక్యాలు





శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి




శ్రీ దర్గాస్వామి

## ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా సార్ గురు పూజలు

ఒక భక్తుని సత్సంకల్పం వలన సుబ్బరామయ్య సార్ ని (భౌతికంగా ఉన్నప్పుడు) అడిగి ఏర్పాటు చేసినవి. సార్ కృప వలన నిర్విఘ్నంగా జరుగుతున్నవి.

**శ్రీ సుబ్బరామయ్య సార్ పూజా మహోత్సవములు - గొలగమూడి ఆంగ్ల నూతన సంవత్సర సందర్భముగా (January, 1, 2023, ఆదివారము)**

| Time | Activity |
|---|---|
| 5:10 - 5:30 AM | Sita-Rama Abhishekam |
| 6:00 - 6:30 AM | Morning Aarathi |
| 6:30 - 7:30/8:00 AM | Rudrabhishekam |
| 8:00 - 9:00 AM | Morning Prasadam (Tifin) |
| 9:00 - 9:30 AM | Sir Pooja |
| 9:30 - 10:00 AM | Sir Speech |
| 10:00 - 10:30 AM | Satsang (from Sir Satsangs) |
| 10:30-11:00 AM | Excerts from Sir Letters |
| 11:00 - 12:00 AM | Devotees Experiences |
| 12:00 - 12:30 Noon | Noon Aarathi |
| 12:30 - 2:00 PM | Bhojana Prasaadam |
| 2:00 - 3:00 PM | Nishkaama Karma / Sir videos |
| 3:00 - 4:00 PM | ప్రశ్న-సమాధానాలు (from Sir & Master Books) |
| 4:00 - 5:30 PM | Sir Life & Experiences with Sir |
| 6:15 - 6:45 PM | Evening Aarathi |
| 6:45 - 7:15 PM | Bhajana |
| 7:15 - 8:00 PM | Kids questions / cultural activities by kids |
| 8:30 - 9:00 PM | Kids Satsang |
| 9:00 - 9:15 PM | Night Aarathi |







శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు




శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

[redacted]

| | |
|---|---|
|  |  |
|  |  |
|  |  |

**-------- సద్గురు దేవా శరణం శరణం ---------**

🙏